# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 27 నవంబర్ 2024 | ■ 13 పేజీలు




## ఉమ్మడి జిల్లాలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

■ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు





- పుట్టెడు దుఃఖంలో శైలజ కుటుంబం..
- కడసారి బిడ్డని చూసుకోలేని పరిస్థితి
- ఇంటి చుట్టూ ఎటు చూసినా పోలీసులే
- దాబాలో హైటెన్షన్.. పోలీసుల అలర్ట్
- అంత్యక్రియలకు బంధువులు రాని పరిస్థితి
- భారీ భద్రత మధ్య శైలజ అంత్యక్రియలు
- ఎమ్మెల్యేలు, విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన

### కన్నపేగుకు కొండంత శోకం
### కన్నీరు కార్చిన ఊరు

# తల్లడిల్లిన కన్నపేగు



ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఎంతో భవిష్యత్తు ఉన్న కన్న కూతురు హాస్టల్లో ఉంటే బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకొంటదని కన్న వారు కలలు గన్నారు.. 9వతరగతి చదువుతుంటే మా బిడ్డ బాగా చదువు తుందని సంబర పడ్డారు.. బడిలో పెట్టిన మాయదారి కూడు తమ బిడ్డను ఆస్పత్రిపాలు చేసిందని తెలిసి తల్లడిల్లిన కన్న పేగు తమ బిడ్డ ఆరోగ్యాంగా ఇంటికి వస్తుందని ఆశపడ్డారు. ఆస్పత్రిలో 20 రోజులుగా కన్నీళ్లు దిగమింగుకుంటు బిడ్డను కంటికి రెప్పల్లా చూసుకున్నారు. కానీ విగతజీవిగా మారి కన్న వారికి కడుపు కోత మిగిల్చింది.. శైలజ మృతి చెందిన తర్వాత కూడా తమ కూతురి శవాన్ని కడసారిగా కళ్లారా చూసుకునే చూసుకోలేని పరిస్థితి ఎదురైంది. తనివి తీరా ఏడ్వలేని పరిస్థితి, ఇంటి చుట్టూ పోలీసులు ఇంటి ముందు అధికారులు, గట్టిగా ఏడ్చిన ఏదో గొడవ చేస్తున్నారని అనుమానం..శైలజ ను వీడ్కోలు తెలిపేందుకు దూర ప్రాంతాల నుంచివచ్చే బంధువులు కూడా గ్రామంలోకి రాకుండా అడుగడుగునా పోలీసుల ఆంక్షలు..మీడియాకు నో ఎంట్రీ..వాంకిడి మండలంలో ఎటు చూసిన పోలీసు పహారా మంగళవారం వాంకిడి మండలంలోని దాబా గ్రామంలో కట్టు దిట్టమైన భద్రత, ఆంక్షల మధ్య శైలజ అంత్యక్రియలు నిర్వహించారు.



### ఖానాపూర్ నియోజకవర్గంలో
## ఊరూరా..పనుల జాతర..!

#### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్ నియోజకవర్గంలో మంగళవారం ఊరూరా.. పనుల జాతర సాగింది. ప్రజాపాలన సంబరాల్లో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఉట్నూర్ మండలంలోని కన్నపూర్ గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణ పనులకు, ఉట్నూర్ పట్టణంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇంద్రవెల్లి మండలం లక్కుగూడలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ధానోరాలో పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జన్నారం మండలం పొనకల్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, లోథెర్ర గోండుగూడ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## ముదిరిన ఇథనాల్ ఫ్యాక్టరీ లొల్లి

■ రోడ్డెక్కిన ప్రజలు ■ ఆర్డీవో వాహనం నిర్బంధం ■ సీఎం కార్యాలయానికి కలెక్టర్ నివేదిక



నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలంటూ కొనసాగుతున్న దీక్షలు మంగళవారం తీవ్ర రూపం దాల్చాయి. దీక్షలో భాగంగా ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం దిలావర్పూర్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యాపార, వాణిజ్య సంస్థలు, పాఠశాలలు సైతం స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని మద్దతు తెలిపాయి. అనంతరం భైంసా - నిర్మల్ జాతీయ రహదారిపై నాలుగు గ్రామాల ప్రజలు మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కనబడటం లేదంటూ ప్లకార్డులు పట్టుకుని వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## గాండ్రిస్తున్న బెబ్బులి

గత మూడు రోజుల నుంచి మండలంలో పులి హల్ చల్ చేస్తోంది. గత ఆదివారం దాబా అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లి వస్తున్న పశువుల మందపై దాడి చేసి పశువులను గాయపరిచిన పులి రెండు రోజులు గోయగాం అటవీ ప్రాంతంలో సంచారిస్తూ కనిపించింది. మంగళవారం గోయగాం సరిహద్దులోని నాగోబా ఆలయం సమీపంలో కనిపించింది.

## భూసేకరణ వేగవంతం చేయాలి

- కాళేశ్వరం 27 ప్యాకేజీ భూసేకరణ వేగిరం చేయండి
- సర్వే నిర్వహణలో పొరపాట్లకు తావివొద్దు
- కలెక్టర్ అభిలాష అభినవ్



## వీఆర్ఏ ఆత్మహత్యాయత్నం

- ఆదిలాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో కలకలం
- సర్వీస్ బుక్‌లో సంతకం చేయడం లేదని ఆత్మహత్యాయత్నం..



# సర్వే వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలి

## అదనపు కలెక్టర్ శ్యామల దేవి..



**ఆదిలాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామల దేవి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్, కామర్స్, పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగుతున్న ఆన్లైన్ డాటా ఎంట్రీ కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వివరాల నమోదు తీరును పరిశీలించి పలుసూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో పొందుపర్చాల న్నారు. అక్కడి నుంచి జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి బా పూలే వసతిగృహాన్ని తనిఖీ చేశారు. వంటగదితో పాటు తరగతి గదులను పరిశీలించి పరిశుభ్రత పాటించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి కరమైన భోజనం వడ్డించాలన్నారు. ఉపాధ్యాయులు భోజన రుచులను చూ డాలని ఆదేశించారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ శ్యామల దేవి తన చాంబర్ లో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు. కార్యాలయ సిబ్బందితో కలిసి రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## మన రాజ్యాంగం గొప్పది...

**గుడిహత్నూర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ మస్కే మాధవ్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ఆత్మ లాంటిది అన్నారు. రాజ్యాంగానికి 1949 నవంబర్ 26 రోజున తుది ఆమోదం లభించిందని, అందుకే ఈ రోజును రాజ్యాంగం దినోత్సవంగా పిలుస్తారని తెలిపారు. భారత రాజ్యాంగం కేవలం చట్టాల సముదాయం కాదని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సూత్రాలను పొందుపరిచే పత్రమని భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు కిషన్ బుద్దే అన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క భారత పౌరుడు గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె. మహేందర్, ససానే సిద్దార్థ్, గోవింద్ బుద్దే, మాధవ్ ససానే, తురేవాల్, శంకర్,బుద్దే బబన్,రాజు, కుశాల్, ఆడే సునిల్, బదురు రాజేశ్వర్ పాల్గొన్నారు.

## సింహ గర్జనకు తరలిరావాలి



**బోథ్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** డిసెంబరు1న హైదరాబాద్లో జరగనున్న మాలల సింహగర్జన మహాసభ కార్యక్రమానికి మాలలు మాలలో ఉపకులాలు అందరూ ఏకమై సభను విజయవంతం చేయాలని మాలల మండల అధ్యక్షుడు ఎలుక రాజు పిలుపునిచ్చారు. మండలంలో ఊరూరు తిరుగుతూ మాలలను చైతన్యం చేస్తూ మాలల సింహగర్జన పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల మాలల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలక రాజు, కోశాధికారి బోడ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ మునేశ్వర్ సోమన్న, సురేందర్, ఊశన్న పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**ఆదిలాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడి, 1949, నవంబర్ 26న ఆమోదించబడిన భారత రాజ్యాంగానికి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా జిల్లా ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఈ సందర్భంగా భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తన ఛాంబర్లో భారత రాజ్యాంగ వేడుకలను నిర్వహించారు. భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్నీ ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, మన ఈ రాజ్యాంగ పరిషత్లో 1949, నవంబర్ 26వ తేదీన ఎవిరిక చేసుకొని, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, రెవెన్యు విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేదంలో రాజ్యాంగ దినోత్సవం



**బోథ్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** మండల కంద్రంలోని వేదం పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ అంబేద్కర్ చిత్ర పఠానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటామో విద్యార్థులకు వివరించారు. శాంతి,న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం యొక్క విలువలను రాజ్యాంగం నొక్కచెబుతుందని అన్నారు. రాజ్యాంగంలో రూపొందించిన హక్కులు విధుల గురించి ప్రతి పౌరుడు విధి గా తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు.పలువురు విద్యార్థులు రాజ్యాంగం పై ఉపన్యాసాలు ఇచ్చారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు రాజ్యాంగ ప్రవేశికను చెప్పు ప్రతిజ్ఞ చేసారు.

## పోషకుల విన్నపంతో

# పార్కింగ్ స్థలం ఏర్పాటు



**బోథ్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో గత కొన్నేళ్లుగా పోషకులు విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ వాహనాలను నిలుపుకోవడానికి, విద్యార్థులను వదిలి తీసుకువెళ్లే ఆటోలు, జీబులు వచ్చి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పోషకులు స్థానిక పిఎసిఎస్ డైరెక్టర్, సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన పాఠశాల ముందు వాహనాలు నిలపడం కోసం బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించి, మొరం పోయించి పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో గత కొన్నేళ్లుగా విద్యార్థులు ఉపాధ్యాయులు పోషకులు పడుతున్న ఇబ్బందులను ఉమేష్ పరిష్కరించినట్లయింది. సమస్య చెప్పగానే స్పందించి ఆ సమస్యను పరిష్కరించినందుకు పోషకులు మంగళవారం పాఠశాలలో ఉమేష్ కు అభినందన సభ ఏర్పాటు చేసి శాలువ, పూలమాలతో సన్మానించారు. తన సొంత నిధులతో విద్యార్థుల సమస్యను పరిష్కరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పోషకులు జవ్వాజి శ్రీనివాస్, కొట్టూరి రాజు, హకీముద్దీన్, సనా, స్వామి, పోశెట్టి, జవ్వాజి రాజు, భోగ సంతోష్, కత్తురి వంశీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కౌలు రైతు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలి



## రైతు సదస్సును విజయవంతం చేయాలి

## హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్

**జన్నారం, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** రైతుల కోసం డిసెంబర్ 1న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఐదవ వార్షికోత్సవ రైతు సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి రైతులు తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి చంద్రకుమార్ అన్నారు. మంగళవారం రోజున జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలో తెలంగాణ రైతు సంక్షేమ సమితి మండల అధ్యక్షుడు అల్లం లచ్చన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దతు ధర నిర్ణయించే చట్టం కోసం రైతులు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మిగతా వ్యాపార రంగాలలో ఉత్పత్తిదారునికి ధర నిర్ణయించుకునే హక్కు ఎలా ఉందో వ్యవసాయ రంగంలోనూ రైతుకు ధర నిర్ణయించుకునే హక్కు కల్పించాలని కోరారు. గతంలో డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు కనీసం మద్దతు ధర చట్టం అమలు చేయాలని, ఆ హక్కు కోసం రైతులు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదంటూ రైతుల ఓట్లతో గెలిచే నేతలు అధికారంలోకి వచ్చినాక రైతులను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం తాను ఎన్ని ఉద్యమాలకైనా సిద్ధమని, రైతులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సమితి నాయకులు ఏనుగు సుభాష్ రెడ్డి, బోర్లకుంట ప్రభుదాస్, నరసింహులు, అశోక్, బుచ్చన్న, మామిడి విజయ్, గంగాధర్, అల్లం పెద్దన్న, సహదేవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగం అనేది ఆత్మ వంటిది

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు, ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగం అనేది ఆత్మ వంటిదని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు అనేవి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతల కృషిని కొనియాడారు. ఆనాటి మేధావుల కృషి వల్ల మనకు పటిష్టమైన రాజ్యాంగం లభించిందన్నారు. అధికారులు, సిబ్బందితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు, ప్రజలు రాజ్యాంగ విలువలు పాటిస్తూ దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో జిల్లాస్థాయి రాష్ట్రీయ

# బాల విజ్ఞాన్ ప్రదర్శన

## జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య

**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 30, డిసెంబర్ 1 తేదీలలో జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల విజ్ఞాన్ ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



## సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్లైన్ పోర్టల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సర్వే వివరాల నమోదు కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రత్యేక అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలను నిర్ధిష్ట నమూనాలో పొందుపరిచిన అంశాల ప్రకారం పూర్తి స్థాయిలో సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సేకరించిన సమాచారాన్ని నమోదు చేయడంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేటర్లు ప్రతి రోజు వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేయాలని, ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా వివరాల నమోదులో శ్రద్ధవహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం కోసం దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి

**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
విద్య, వైద్య, సాహిత్య, కళ, క్రీడా రంగాలలో ఉత్తమ సేవలు అందించిన, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన క్రైస్తవులు, క్రైస్తవ సంస్థల నుండి సన్మానం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలకు పైబడి పై రంగాలలో ఉత్తమ సేవ / ప్రతిభ కనబరిచిన క్రైస్తవ వ్యక్తులు/ సంస్థల నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నామినేషన్ ఫారాలు హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (అల్పసంఖ్యాక) ఆర్థిక సంస్థ, మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయంలో, ఆన్లైన్లో www.tgcmfc.inలో పొందవచ్చని తెలిపారు. పూర్తిచేసిన నామినేషన్లను జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్-5 లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో డిసెంబర్ 5వ తేదీలోగా అందజేయాలని తెలిపారు.

## ఈ నెల 28న మినీ జాబ్ మేళా

### జిల్లా ఉపాధి అధికారి ఎ. రవికృష్ణ..

**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28వ తేదీ ఉదయం 10:30 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి ఎ.రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్- హైదరాబాద్ సంస్థలో ప్రొడక్షన్ విభాగంలో 30 జూనియర్ కెమిస్ట్/ ట్రైనీ (బి. ఎస్ సి. కెమిస్ట్రీ/ బి.ఎ.బి. కాం), 30 జూనియర్ ఆపరేటర్/ట్రైనీ (ఎస్. ఎస్. సి. /ఇంటర్మీడియట్), 30 జూనియర్ ఇంజనీర్/ట్రైనీ (ఐ.టి.ఐ. ఫిట్టర్, డిప్లొమా- మెకానికల్/ కెమికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్) పోస్టులను భర్తీ చేసేందుకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, 18-26 సంవత్సరాల వయసు కలిగి విద్యార్హత కలిగిన పురుష అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలో పని చేయవలసి ఉంటుందన్నారు.

# నిత్యజీవితంలో యోగను భాగం చేసుకోవాలి










**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో యోగ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆయుష్ విభాగానికి ఆధ్వర్యంలో యోగ శిక్షణ కేంద్రాన్ని వైద్యశాఖ అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగను భాగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యోగా కేంద్రంలో యోగ నిపుణులచే శిక్షణను అందివ్వడం జరుగుతుందన్నారు. యోగ వలన మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని యోగ సాధన చేయాలన్నారు. నిత్యం యోగ సాధన వల్ల ఎన్నో రకాలైన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చునని, రోగ నిరోధక శక్తి అధికమవుతుందని తెలిపారు. యోగా శిక్షణ కేంద్రానికి అనుబంధంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 10 యోగ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ ఎంతో ముఖ్యమని, యోగా రోగాలు కూడా తగ్గుతాయన్నారు. ప్రజలు అందరికి యోగా చేరువయ్యేలా అధికారులు కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రాజేందర్, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆర్ఎంవో సుమలత, ఆయుష్ విభాగపు వైద్యాధికారి గంగాదాస్, డిసిఎచ్ డా. సురేష్, తహసిల్దార్ రాజు, అధికారులు, వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు టాంపరింగ్ చేయబడవు

**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
భారత ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం. విశ్వసనీయతను ప్రశ్నించడం సరికాదని, ఎన్నికలలో వినియోగించే ఈ.వి.ఎం.లు టాంపరింగ్ చేయబడవని దేశ అత్యున్నత స్థానం వ్యాఖ్యానించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్ళీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టి వేసిందని, ఈవిఎం టాంపరింగ్పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందన్నారు. ఓడినప్పుడు మాత్రమే ఓటింగ్ యంత్రాల విశ్వసనీయతను ప్రశ్నించడం సరికాదన్నారు.

## భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు



**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**
**ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి**

**ఆదిలాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్, పాలిటెక్నిక్ కళాశాల లలో ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీలను పరిశీలించిన అనంతరం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్, మహాత్మ జ్యోతి బా పూలే హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా మెనూచార్ట్ని పరిశీలించి ఈ రోజు మెనూను అడిగి తెలుసుకొని స్వయంగా పరిశీలించారు. భోజనం అందించే ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలనీ, వంట పాత్రలు, వంట వండే ప్రాంతం ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు అందించే నాణ్యమైన పౌష్టికాహార భోజనంపై ఆరా తీశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**బెల్లంపల్లి, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కన్నెపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే వినోద్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మండలంలోని జనకాపూర్ గ్రామంలో రూ.3.50 లక్షల ఎన్ఆర్ఈజీఈఎస్ నిధులతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు పనులు, సీసీ డ్రైన్ పనులను ప్రారంభించారు. అనంతరం టేకులపల్లి గ్రామంలో రూ.20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో రూ. 12లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలో రూ.5 లక్షల నిధులతో సీసీ డ్రైన్ పనులను ప్రారంభించారు. రైతు వేదిక భవనంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆర్డీవో హరికృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగ్ రావు, రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొన్నారు.



## యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
2024 : 01-01-2025 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తా నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 2కె రన్ కార్యక్రమంలో నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్తో కలిసి పాల్గొని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 సం॥లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. జాబితాలో రెండు / మూడు ఎపిక్ కార్డులు కలిగిన, చిరునామా మారిన, మరణించిన వారి వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపుల పై భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులపై విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని, నూతన ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఓటు ఆవశ్యకత, ఓటరు నమోదు, జాబితాలో మార్పులు ఇతర అంశాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## నేషనల్ హైవే..
# పనులను అడ్డుకోవద్దు

- నష్ట పరిహారం అందుతుంది జాతీయ రహదారి నిర్మాణానికి సహకరించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణానికి ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం రొమ్మిపూర్ ప్రారంభమైన జాతీయ రహదారి 163జి పనులను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 334 కిలో మీటర్ల మేర ఉంటుందని, జిల్లా ప్రజలు రహదారి నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో చెట్లు, బోర్లు, పైపు ఇతరత్రా నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా పరిహారం కొరకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కుందారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ విస్తరణాధికారులను కేటాయించాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్లో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం క్లీనర్లను ఉంచడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, తాగునీరు, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వనజారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబట్టాం సొనాల..
# మండలాన్ని సాధించుకున్నాం

### మాజీ ఎంపీపీ తులా శ్రీనివాస్...



**బోథ్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** బోథ్ మండలం నుండి ప్రత్యేకంగా సొనాల మండలం కోసం పట్టుబట్టి పోరాటం చేసి మరీ సాధించుకున్నామని మాజీ ఎంపీపీ తులా శ్రీనివాస్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో నూతనంగా సోనాలను మండలంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా విజయోత్సవంతో కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సోనాలను మండలంగా ఏర్పాటు చేస్తూ అప్పటి సిఎం కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కాక మండల ప్రస్తావన అలాగే ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ వచ్చింది. పట్టు వదలని విక్రమార్కుడి లాగా ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సహకారంతో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. చివరకు నేడు సొనాల మండలం ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినన్నారు. త్వరలోనే నూతన మండలానికి అడుగు ముందుకు పడుతుందని అన్నారు. సోనాల మండల ఏర్పాటుకు తనతో పాటు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అందరి సమిష్టి విజయమని, మండలాన్ని సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామన్నారు.

# నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ..

**బెల్లంపల్లి, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** నెన్నెల మండలంలోని మన్నెగూడెం గ్రామపంచాయతీ లోని భోగం పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాల వారికి బ్లాంకెట్లను చీరలను వాసవి క్లబ్ బెల్లంపల్లి 2025 అధ్యక్షులు సామ మహేష్ బెల్లంపల్లి ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త మెన్స్ క్లబ్ ఫ్యాషన్స్ కృష్ణ మందిర్ లైన్ వారు మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షులు రేణిగుంట్ల శ్రీనివాస్, సత్యసాయి సేవ సమితి కన్వీనర్ శ్రీనివాస్ ఎన్కే ఛానల్ ప్రతినిధులు శ్రీనివాస్‌తో పాటు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఈ గ్రామంలో కరోనా సమయంలో వారికి నిత్యవసర వస్తువుల పంపిణీ,శీతాకాలంలో దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.



## టైగర్ కారిడార్ పేరిట రైతులను
# ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు





### ఎమ్మెల్యే హరీష్ బాబు...

**కాగజ్‌నగర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ భవనానికి, అంగన్వాడి కేంద్రానికి సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మరియు కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ కుమారి శ్రద్ధా శుక్ల లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ టైగర్ కారిడార్ పేరిట ఫారెస్ట్ అధికారులు రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములను కూడా ఫారెస్ట్ భూములుగా చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులైన జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం జరుగుతుందని, జిల్లాలో రూ.17 కోట్లతో పనులు చేపట్టనున్నామని, వచ్చే మార్చి కల్లా పనులు పూర్తవుతాయని తెలియజేశారు. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు రేపు ప్రధానమంత్రిని కలుస్తున్నామని, నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**జన్నారం, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** జన్నారం మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పర్యటించారు. మండలంలోని పొనకల్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, లోత్వొర్రె గోండు గూడ గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మురిమడుగు గ్రామంలో పౌల్ట్రీ షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక్క సంవత్సరంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపించిందని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్ మేకల మాణిక్యం సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, ఏనుగు సుభాష్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, సుధాకర్ నాయక్ ,రఫీ ఉల్లా, లక్ష్మీనారాయణ,ముత్యం సతీష్,నందు నాయక్, ఇందయ్యా, సుధీర్, ముత్యం రాజన్న, స్వామి, రాకేష్ పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలో పులి హల్చల్



**వాంకిడి, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** గత మూడు రోజుల నుంచి మండలంలో పులి హాల్ చల్ చేస్తోంది. గత ఆదివారం సాయంత్రం దాబా అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లి వస్తున్న పశువుల మందపై దాడి చేసి ఐదు పశువులను గాయపరిచిన పెద్దపులి సోమవారం రెండు రోజులు గోయగాం అటవీ ప్రాంతంలో సంచరిస్తూ కనిపించింది. మళ్లీ మంగళవారం గోయగాం సరిహద్దులోని నాగోబా ఆలయం సమీపంలో పులి సంచరిస్తుండగా రోడ్డుపై అటుగా వెళ్తున్న కొందరు వాహనదారులు వీడియోలుసోషల్ మీడియాలో పెట్టారు.

## ఆర్థిక సహాయం అందచేత

**జన్నారం, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)** మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు దుమల్ల ఎల్లయ్య ఒక ప్రమాదంలో గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ఇంచార్జ్ ఎరుకల రాజు గౌడ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య లు దుబాయ్ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ అలీం, మండల ప్రెసిడెంట్ పాలాజీ శ్రీనివాస్, రాష్ట్ర కన్వీనర్ సంద సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుగు మల్లికార్జున్, ఎరుకల రమేష్ గౌడ్, కోడిజుట్టు నరేష్,రవి, మరికొంతమంది సహాయంతో 25వేల రూపాయలు జమ చేసి గాయాలు పాలైన దుమల్ల ఎల్లయ్యకు మంగళవారం రోజున అందజేశారు.







# ధాన్యం కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమక్కుమార్రెడ్డి, రాష్ట్రం నుండి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులతో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ఇందులో భాగంగా రాష్ట్రంలో 8 వేల 196 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించగా ఇప్పటి వరకు 8 వేల 12 కొనుగోలు కేంద్రాల ద్వారా 24 లక్షల 49 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో దొడ్డురకం ధాన్యం 17 లక్షల 85 వేల మెట్రిక్ టన్నులు, సన్నరకం 6 లక్షల 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, ఇప్పటి వరకు 3 లక్షల 95 వేల మంది రైతుల ఖాతాలలో 3 వేల 693 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్కు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో సన్నరకం, దొడ్డురకం ధాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం త్వరలో రేషన్ కార్డు దారులకు, వసతిగృహాలు, గురుకులాలకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టనున్నందున ఆ దిశగా సన్న రకం ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, ఇతర అన్ని మౌలిక వసతులు కల్పించాలని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వరి కోత సమయంలో హార్వెస్టర్ నిర్దిష్ట వేగం వినియోగించినట్లయితే అప్పుడే నాణ్యమైన ధాన్యం వస్తుందని, అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సన్నరకం ధాన్యాన్ని బోనస్ చెల్లిస్తున్నందున వ్యవసాయ విస్తరణాధికారులు ధాన్యాన్ని గుర్తించి ధృవీకరణ పత్రం అందించడంలో జాగ్రత్తలు వహించాలని, నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం తూకంలో తరుగు చేయకూడదని, ధాన్యం కొనుగోలు చేసిన సమయంలో సంబంధిత రైతుకు రశీదు జారీ చేయాలని, ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్లో సంబంధిత రైతుల వివరాలు నమోదు చేసి వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని తెలిపారు. ధాన్యం దిగుమతిలో రైస్ మిల్లర్లు ఆలస్యం చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని, రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధిత రైతు ఖాతాలలో నగదు 3 రోజులలోగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహబూబ్నగర్లో ఈ నెల 30న రైతు పండగ విజయోత్సవం లోగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి ఆయా రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు ప్రక్రియ పూర్తి చేసి వారి ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రులు, ప్రత్యేక అధికారులు, జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు వారి పరిధిలోని కొనుగోలు ప్రక్రియను సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2024 - 25 సంవత్సరానికి గాను 3 లక్షల 68 వేల 140 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇప్పటి వరకు జిల్లాలో 2 వేల 325 మెట్రిక్ టన్నుల దొడ్డురకం, 79 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేసి 1 వేయి 972 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక అధికారిని నియమించాలని, నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే సంబంధిత వివరాలు ట్యాబ్ లో నమోదు చేసి ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం ధాన్యం తరలించాలని, కొనుగోలు జరిగిన 3 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా గణాంక అధికారి జి.సత్యం, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**సారంగాపూర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఉన్నత పాఠశాలలో చించోలి(బి) తో పాటు మండలంలోని సారంగాపూర్, సాయి నగర్ బంద్రేవుతాండ, కుప్టి, జామ్, యాకర్పల్లి స్వర్ణ ఉర్దూ మీడియం పాఠశాలల్లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా డ్రా,బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధుసూధన్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ రమేష్ సుజాత వాణి సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**కాగజ్‌నగర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించ డం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 30 మందిని పరీక్షించగా అందులో 23 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని, శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఫౌండేషన్ అధ్యక్షులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.



# శైలజ కుటుంబాన్ని ఆదుకోవాలి



**బెజ్జూర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని మంగళవారం గాంధీ చౌక్ నుండి బస్టాండ్ ఏరియా వరకు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి అనంతరం బెజ్జూర్ మండలంలో ఉన్నటువంటి అన్ని సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆదివాసి నాయకులు పోల్క వెంకటేష్, సామల తిరుపతి, జావీద్ అలి మాట్లాడుతూ కొమురం భీం జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని వసతి దాబా గ్రామానికి చెందిన చౌదరి శైలజ వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. గత నెల 30న పాఠశాలలో నాణ్యతలేని అన్నం తిని దాదాపు 70 మంది విద్యార్థినీలు అస్వాస్థతకు గురైనారు. వెంటనే హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించడం జరిగింది. చికిత్స పొందుతూ ప్రాణ భయం నుండి విద్యార్థినిలు అందరు బయటపడ్డారు. కానీ చౌదరి శైలజ అనే విద్యార్థినికి పరిస్థితి విషమించడంతో వెంటనే హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించడం జరిగింది. 25 రోజుల పాటు చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ప్రభుత్వం శైలజ కుటుంబానికి ఉద్యోగం, ఇల్లు కట్టించి, 50 లక్షల ఎక్స్ గ్రెసియ) ఇవ్వాలని, మరియు అన్ని విధాలుగా వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షులు ఆది అశోక్ జిల్లా నాయకులు కొట్రంగి రామకృష్ణ, సురేష్ , కవుడే తిరుపతి, నాయకులు రాచకొండ శ్రీవర్ధన్, జంగిటి సునీల్, రాకేష్, పురుషోత్తం, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న చిత్రపటం

**బోథ్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా ర్థులు నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని భారతదేశ చిత్రపటంలో రాజ్యాంగ పీఠికను పొందుపరుస్తూ రాజ్యాంగ ఏర్పాటు అంశాలను విశదీకరిస్తూ తయారుచేసి శభాష్ అనిపించుకున్నారు.



# ఎస్సీ వర్గీకరణతోనే దళితులకు సమన్యాయం

**బోథ్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ఎస్సీ వర్గీకరణ తోనే దళితులకు సమన్యాయం సమానత్వం చేకూరుతుందని ధర్మ సమాజ్ పార్టీ బోథ్ మండల అధ్యక్షులు కొండమడుగు గణేష్ మహారాజ్ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఏకపక్షంగా కొన్ని కులాలు చేజెక్కించుకుంటున్నాయని, జనాభా దామష ప్రకారం ఎవరి వాటా వారికి వచ్చే విధంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తానని ప్రకటించి ఇప్పటికే ఇచ్చిన టువంటి నోటిఫికేషన్లకు ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వెంకటేష్ మహారాజ్ ఉపాధ్యక్షులు సుధాకర్ మహారాజ్ ప్రధాన కార్యదర్శి రమేష్, రాథోడ్ నరేందర్ కృష్ణ స్వామి పాల్గొన్నారు.





## ప్రజా వ్యతిరేక..
## పాలనందిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ఆదిలాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పాలన సాగిస్తుందని ఆల్ ఇండియా కిసాన్ మహాసభ జిల్లా కార్యదర్శి చిలుక దేవిదాస్ అన్నారు. కేంద్రం తీరు వ్యతిరేకంగా దేశ వ్యాప్త నిరసనల్లో భాగంగా వామ పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కిసాన్ చౌక్ లో ఆందోళన చేపట్టారు. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆల్ఇండియా కిసాన్ మహాసభ జిల్లా కార్యదర్శి చిలుక దేవిదాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కార్ కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని లిఖితపూర్వకంగా ఇచ్చి కూడా దాన్ని మళ్లీ అమలు చేసేల కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రం తీరుకు వ్యతిరేకంగా కార్మిక, రైతు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి పోరాడాలన్నారు. కార్యక్రమంలో దేవేందర్, రాజు, సంగెపు బొర్రన్న, వెంకటనారాయణ నాయకులు ఉన్నారు.

## విద్యార్థిని మృతికి కారకులైన చర్యలు తీసుకోవాలి

**ఆదిలాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండలానికి చెందిన శైలజ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శైలజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి అశోక్, హరీష్ పాల్గొన్నారు.







### పాఠశాల స్థాయిలోనే..
## వైకల్యాలను గుర్తించాలి

**ముథోల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

పాఠశాల విద్యార్థుల్లో వైకల్యాలను గుర్తించి ప్రశస్త్ యాప్‌లో నమోదు చేసే బాధ్యత హెచ్ఎంలతో పాటు ఆయా తరగతి ఉపాధ్యాయులపై ఉంటుందని ఎంఈఓ రమణ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల నుంచిజరుగుతున్న ప్రశస్తా శిక్షణ ముగింపు సందర్భంగా హాజరై ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో గుర్తించిన వైకల్యాలను మదింపు చేయడానికి, ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రతి విద్యార్థిని పరిశీలించి రిపోర్టును యాప్‌లో పొందుపర్చాలన్నారు. యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే విధానాన్ని స్పెషల్ టీచర్ సాయికృష్ణ ఐఈఆర్పీ విజయ్ కుమార్ వివరించారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యా యులు, సీఆర్పీలు ఎక్బల్, భూమన్న, రాములు పాల్గొన్నారు.

# గొప్ప శాసనం మన రాజ్యాంగం



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

దేశ పౌరులకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే గొప్ప శాసనం మన రాజ్యాంగం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నత ప్రజాస్వామ్య రాజ్యాంగం మనదేనని అన్నారు. దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించు కోవడానికి, పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడంతో పాటు ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, స్వేచ్ఛా సౌభ్రాతృత్వాన్ని దేశంలో అమలు చేస్తూ ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, దేశ అభివృద్ధి, పౌర హక్కులు, బాధ్యతలు, ప్రజాప్రతినిధులు, అధికారుల అధికారాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి అంశాన్ని పొందుపరచడం జరిగిందని తెలిపారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా రాజ్యాంగ
## దినోత్సవ వేడుకలు



**ముథోల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండలంలోని ఆయాగ్రామాలలో గల ప్రభుత్వ ప్రైవేటుపాఠశాలల్లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచంలోనే అత్యున్నత ప్రజాస్వామ్య రాజ్యాంగం మనదేనని అన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రవేశికను చదివారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం




**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రెవెన్యూ, పౌర సరఫరాల, వ్యవసాయ శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులందరూ ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచినట్లు, రానున్న కొద్ది రోజుల్లోనే అదనంగా మరికొన్ని యంత్రాలను సమకూరుస్తామన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు రైతుల నుంచి సేకరించిన సన్న, దొడ్డు రకపు వరి ధాన్యాపు వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులు ఖాతాల్లో జమ చేసిన డబ్బు, తదితర వివరాలను సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగుల కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. కలెక్టర్లు, అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ రిపోర్టులను అందజేయాలన్నారు. వరి ధాన్యం పక్కదోవ పట్టకుండా అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా వ్యవస్థను కొనసాగించాలన్నారు. పౌరసరఫరాల, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈనెల 30 వ తేదీన నిర్వహించబోవు రైతు పండగ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లను చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన వరి ధాన్యానికి సంబంధించిన వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతుల ఖాతాల్లో జమ చేసిన నగదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లు, సిపిఓ జీవరత్నం, డిఎస్ఓ కిరణ్ కుమార్, వేణుగోపాల్, డిసిఓ రాజమల్లు పాల్గొన్నారు.

### రైతుల ఖాతాలలో
# 1 కోటి 83 లక్షల రూపాయలు జమ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత నగదు వారి ఖాతాలలో నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాల ద్వారా 2 వేల 710 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత 121 మంది రైతుల ఖాతాలలో 1 కోటి 83 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 13 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీకళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై యువతకు అవగాహన



**కుభీర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మండలంలోని పల్సి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి విద్యార్థులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు. మన పైన పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తున్నారని, సిగరెట్, గంజాయి, గుట్కా, తంబాకు, వైన్, కొకైన్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్యమే మహాభాగ్యమని లేనిపోని వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మ హత్యలకు కారకులవుతున్నారని అన్నారు. తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుచుతున్నారని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ మాదక ద్రవ్యాల నిర్మూలన అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా ప్రథమ బహుమతి ఇ.పల్లవి 9వ తరగతి, ఎస్ కే ఆఫ్రిన్ ద్వితీయ బహుమతి 8వ తరగతి, జి నికిత 10వ తరగతి తృతీయ బహుమతి పొందగా,గెలుపొందిన బాలికలకు ప్యాడ్లు అందించారు. ప్రధానోపాధ్యాయులు సురేష్, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, ఎర్రన్న, సాయికుమార్, మధుసూదన్, ఎల్లన్న పాల్గొన్నారు.







## ఖానాపూర్ నియోజకవర్గంలో

# ఊరూరా..పనుల జాతర..!



### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్





(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఖానాపూర్ నియోజకవర్గంలో మంగళవారం ఊరూరా.. పనుల జాతర సాగింది. ప్రజాపాలన సంబరాల్లో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఉట్నూర్ మండలంలోని కన్నపూర్ గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణ పనులకు, ఉట్నూర్ పట్టణంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఇంద్రవెల్లి మండలం లక్కుగూడ లో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ధానోరా లో పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జన్నారం మండలం పొనకల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు, లోథెర్ర గోండు గూడ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. దాస్తురాబాద్ మండల కేంద్రంలో విఓ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిళా క్యాంటీన్ ను ప్రారంభించారు. కడెం మండల కేంద్రంలో స్వయం సహాయక గ్రూప్ ఆధ్వర్యంలో నాటు కోళ్లను పంపిణి చేసారు. ధర్మాజీపేట్‌లో మహిళా క్యాంటీన్, పౌల్ట్రీ షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం పెంబి మండలంలోని నాగాపూర్ పాఠశాలలో మరుగు దొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. వేణునగర్, లక్మీపూర్‌లలో మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. మందపల్లిలో మేకల పెంపకం షెడ్డును ప్రారంభించారు. ఖానాపూర్ మండలం మాస్కపూర్‌లో రోడ్డు పనులను ప్రారంభించారు. బాధనకుర్తి పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

**కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం**

**ఇంద్రవెల్లి, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని పిప్పిరీ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం,లక్కుగూడా గ్రామంలో 12 లక్షలతో వ్యయంతో నూతన అంగన్వాడి భవనం, దన్నోర(బి) గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 4 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల కు భూమి పూజ చేసి ప్రారంభించారు. అదేవిధంగా పలువురుని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని,కాంగ్రెస్ పార్టీ చెప్పేదే చేస్తోందని చేసేదే చెప్తుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రజల వారికి పరిష్కరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాల అభివృద్ధికి పెద్దపీట..**

**ఉట్నూర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ, అదే విధంగా బోయవాడ కాలనీలో నూతన అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మహిళల ఆర్థిక తోడ్పాటుకు ప్రభుత్వం కృషి**

**దస్తూరాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం దస్తురాబాద్ మండల కేంద్రంలో నూతన వివోఏ భవన నిర్మాణ పనులతో పాటు మున్యాల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అన్ని రంగాలు అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు.మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం**

**ఖానాపూర్, పెంబి, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

గ్రామాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం పెంబి మండలంలోని నాగపూర్ గ్రామంలో పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి, లక్ష్మీపూర్ గ్రావెల్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అదే విధంగా ఖానాపూర్ మండలంలోని బాదంకుర్తి గ్రామంలో యుపిఎస్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి, మస్కాపూర్ గ్రామంలో సిఆర్ఆర్ రోడ్డు పనులకు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి మేలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అద్భుతంగా తీర్చిదిద్దడం కోసం నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా ప్రభుత్వంలోనే అందరికి న్యాయం..**

**జన్నారం, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**

పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ప్రజా ప్రభుత్వంలో గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముందు కెళ్తున్నామని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామంలో నూతన సిసి రోడ్ నిర్మాణ పనులు, లోతుర్రే గోండుగూడా గ్రామంలో నూతన అంగన్వాడీ భవనం నిర్మాణ పనులకు, మురిమడుగు గ్రామంలో పౌల్ట్రీ షెడ్లను ప్రారంభించారు. అదేవిధంగా ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. గత పదిఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టివేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తుందన్నారు.











## డయాగ్నోస్టిక్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

**ఆదిలాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని డయాగ్నోస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని పలు డయాగ్నోస్టిక్ సెంటర్లను ఆయన సందర్శించి ఇక్కడ కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, ధరల పట్టిక తదితర వాటిని పరిశీలించారు. రికార్డులను సరి చూసి మ్యానువల్‌తో పాటు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో స్కానింగ్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ.. జిల్లాలో 40 డయాగ్నోస్టిక్ సెంటర్లు రిజిస్ట్రర్ ఆయ్యాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి కేంద్రంలో అమలు చేయాలని సూచించారు. స్కానింగ్, ఎక్స్రే తీసిన వివరాలను ఎప్పటికప్పుడు ఎఫ్ ఫారం ద్వారా ఆన్లైన్లో పొందుపర్చాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే స్కానింగ్, ఎక్స్రేలు తీయాలన్నారు. లింగానిర్ధరాణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఈవీఎంలు ట్యాంపరింగ్ కావు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే...



**ఆసిఫాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజా హిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు.

# పోలీసులు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేయాలి

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల..

**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక భారత రాజ్యాంగానికి ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఎంతో గుర్తింపు ఉన్నదని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు . భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని ఆమె చెప్పారు .75వ, భారత రాజ్యాంగ ప్రవేశిక సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రవేశిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పోలీసు సిబ్బందిచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎస్పీ జానకి మాట్లాడుతూ ప్రజల రక్షణ, శాంత్రి భద్రత ,పర్యవేక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్న పోలీసులమైన మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేయాలని కోరారు. సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సూర్యనారాయణ, ఏవో యూనుస్ అలీ, డిపిఓ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.



## బాలిక కుటుంబానికి నష్టపరిహారం చెలించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**



కొమురం భీం జిల్లా వాంకిడి మండలంలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని శైలజ (16) నిన్న రాత్రి తుది శ్వాస విడిచి నా సంగతి తెలిసిందె ఆమె మృత దేహానికి నివాళులు అర్పిద్దామని వెళ్తున్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ని మరియు నాయకులను అడ్డుకోవడన్ని, ప్రతి మండలంలోని బీజేపీ నాయకులను అక్రంగా అరెస్ట్ చెయడన్ని ఖండిస్తున్నామన్నారు. అక్టోబర్ 30వ తేది రాత్రి భోజనం తిన్న 60మంది బాలికలు అస్వస్థతకు గురియ్యారు ఇ%శీ%దులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండగా ఇద్దరు కోలుకున్నారు. హైదరాబాద్ నిమ్స్ హస్పెటల్ లో శైలజ చికిత్స పొందుతూ మృతి చెందింది వెంటనే ఆమె కుటుంబానికి 50లక్షల రూపాయలు నష్టపరిహారం చెలించాలని జిల్లా ఇంచార్జ్ సీతక్క రాజీనామా చేయాలనీ డిమైంది చేశారు. విరితోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం మాజీ ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ జిల్లా ఉపాధ్యాక్షులు విశాల్ ఖండ్రే మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి సూర్యప్రకాష్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు జయ్ రాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సర్వే డేటా ఎంట్రీ విధులు కేటాయించొద్దు




**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులను ఇప్పటికే సమగ్ర సర్వే కోసం వినియోగించుకున్న ప్రభుత్వం, తిరిగి ఆ సర్వే డేటా ఎంట్రీ కోసం వాడుకోవడం సరైంది కాదని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లచ్చిరాం అన్నారు .ఇదివరకే సమగ్ర సర్వేలో ఉపాధ్యాయులు నిమగ్నం కావడంతో 20 రోజులపాటు విద్యార్థులకు నష్టం జరిగిందన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలని ఆయన కోరారు. మంగళవారం నిర్మల్ లోని ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా సర్వే విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు వెంటనే గౌరవ వేతనం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సెలవు రోజుల్లో పనిచేసిన రోజులకు యుసిఎల్ మంజూరు చేయాలని లచ్చిరాం సూచించారు. 2024 డిఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు నియామక తేదీని అక్టోబర్ 10 నుండి లెక్కిస్తూ వేతనాలు చెల్లించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాల న్నారు. సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏ .మురళీ మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోడిశెట్టి రవికాంత్ ,వహీద్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శరత్ చందర్ రెడ్డి, కోశాధికారి పోల ధర్మరాజ్, బలిరాం తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు పత్తి కొనుగోళ్లు బంద్

**ఇచ్చోడ, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని రాణి జిన్నింగ్ ప్రెస్సింగ్ మిల్లులో సీసీఐ ద్వా రా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఈనెల 27, 28వ తేదీలలో మూసివేస్తున్నట్టు సీసీఐ అధికారి ఉదయ్‌షా మంగళవారం తెలిపారు. ఈ ప్రాంతంలోని జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిల్వలు విపరీతంగా పెరిగిపోవడంతో రెండు రోజుల పాటు కొనుగోళ్లు నిలిపి వేస్తున్నామన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి ఈ 2రోజులు మార్కెట్‌కు పత్తిని తీసుకురావద్దని కోరారు. తిరిగి 29న కొనుగోలు పున ప్రారంభమవుతుందన్నారు.

## భార్యను చంపిన భర్తకు శిక్ష

**కుభీర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
భార్యను చంపిన కేసులో భర్తకు జీవితకాల శిక్షను ఖరారు చేశారు. మండలంలోని బెల్గాం గ్రామానికి చెందిన నవనీతను నాలుగేళ్ల క్రితం ఆమె భర్త శీలేవారు బాలాజీ హత్య చేసిన కేసులో నేరం రుజువు కావ డంతో నిర్మల్ కోర్ట్ న్యాయమూర్తి కర్ణకుమార్ జీవితకాల శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

## పశువుల కొట్టం దగ్ధం..

**ఉట్నూర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రమాదవశాత్తు కొట్టం కాలిపోయిన ఘటన సోమవారం రాత్రి ఉట్నూర్ మండలంలోని పెద్ద గంగా పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు చెవుల సాయన్న తెలిపిన వివరాల ప్రకారం తన ఇంటి సమీపంలో పశువుల కొట్టం ఉంది. రోజూలాగే కొట్టంలో రెండు ఎద్దులు, ఒక దూడను కట్టేసి పడుకున్నా.. ఏమైందో ఏమో తెలియదు కానీ ప్రమాదశాత్తూ కొట్టంకు నిప్పంటుకుని కాలిపోయింది. కొట్టంలో ఉన్న రెండు ఎద్దులు, ఒక దూడ చనిపోయాయి. గడ్డి, చొప్ప మొత్తం దగ్ధమైంది. రూ.లక్ష 50వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధి తుడు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగాలి




**ఆదిలాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు వెంటవెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సన్న రకం కు బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు. రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ ఆబిగ్యాన్ మాల వీయ, సీఈఓ జితేందర్, సాయన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుంది, ఇంకా ఎంత ధాన్యం రావలసి ఉన్నది అనే నివేదికలు అందజేయాలన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేసే విధంగా తగినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని , . వచ్చిన ధాన్యానికి త్వరితగతిన ట్యాగింగ్ పూర్తి చేయాలని ఒకేసారి ధాన్యం అధిక మొత్తంలో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 30 వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించు రైతుల పండుగను విజయవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. దీనిలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ , రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం అంచనా 3400 మెట్రిక్ టన్నుల అంచనా కాగా ఇప్పటి వరకు 107 రైతుల నుండి 484.320 మెట్రీక్ టన్నుల వడ్లను కొనుగోలు చేయడం జరిగిందనీ, ఇందులో సన్న వడ్లు 25 మెట్రిక్ టన్నులు, దొడ్డు వడ్లు 459.320 మెట్రిక్ టన్నులు కాగా త్వరలో రైతుల ఖాతాలో 1 కోటి 12 లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రభాత సమాచారం
MOVIE TIME
బుధవారం | 27 నవంబర్ | 2024



# బాలకృష్ణతో శ్రీలీల

నందమూరి నటసింహం బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. బాలకృష్ణ సీజన్ 4లో ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ కొత్తకొత్త సెలబ్రిటీలతో సందడి చేస్తున్నాడు. ఇటీవలే పుష్ప-2 ది రూల్ ప్రమోషన్స్‌లో భాగంగా పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో బాలకృష్ణతో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఎపిసోడ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. భగవంత్ కేసరిలో శ్రీలీల బాలకృష్ణతో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోకు మంచి ప్రశంసలు దక్కాయి. తాజాగా బాలయ్య, శ్రీలీల మరోసారి సందడి చేయబోతున్నారన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజాగా మరో అతిథిగా డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల ను ఫైనల్ చేశారు. శ్రీలీల అన్‌స్టాపబుల్ తాజా ఎపిసోడ్ షూట్‌లో జాయిన్ అయింది. స్లీవ్ లెస్ టాప్, చీరకట్టులో క్యారవాన్ ముందు హొయలు పోతున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. శ్రీలీల ఎపిసోడ్ ప్రోమో ఎప్పుడొస్తుందనేది తెలియాల్సి ఉంది.



# షూటింగ్ లోకి పవర్ స్టార్

పవర్ స్టార్, ఏపీ సీఎం పవన్ కళ్యాణ్ హీరోగా మూడు సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూడు సినిమాల్లో రెండు సినిమాలు దాదాపు చివరి దశ షూటింగ్ కి వచ్చేశాయి. మరి ఆ చిత్రాలే యంగ్ దర్శకుడు సుజీత్ తో చేస్తున్న "ఓజి" అలాగే మరో చిత్రం దర్శకుడు జ్యోతికృష్ణతో చేస్తున్న భారీ చిత్రం "హరిహర వీరమల్లు". ఈ రెండు చిత్రాలు కూడా ఇంకా పవన్ నుంచి కొన్ని డేట్స్ ఇస్తే ఎప్పుడో పూర్తి కావాల్సినవి ఇప్పటికీ ఇలా కొనసాగుతూ వస్తున్నాయి. అయితే తాజాగా ఈ రెండు సినిమాల షూటింగ్స్ పై లేటెస్ట్ అప్డేట్స్ వినిపిస్తున్నాయి. మొదటిగా వీరమల్లు షూటింగ్ అయితే ఈ నవంబర్ 28 నుంచి మొదలు కానున్నట్టుగా తెలుస్తుంది. అక్కడ నుంచి డిసెంబర్ మొదటి వారం వరకు షూటింగ్ కొనసాగనున్నట్లు తెలిసింది. మరి ఇది భారీ సెట్టింగ్ లో జరగనున్నట్టుగా తెలుస్తుంది. ఇక ఓజి విషయానికి వస్తే.. ఈ డిసెంబర్ 5 నుంచి అవైటెడ్ బ్యాంగ్ కాక్ షెడ్యూల్ ని మేకర్స్ స్టార్ట్ చేయనున్నట్టుగా తెలుస్తుంది. ముందుగా అక్కడ పవన్ లేని సీన్స్ ని అయితే మేకర్స్ తీయనున్నారట. ఇక్కడ ఓ యాక్షన్ షూట్ ని సుజీత్ ప్లాన్ చేసినట్టుగా తెలుస్తుంది.



# అఖిల్ నిశ్చితార్థం..

అక్కినేని హీరో అఖిల్ తన బ్యాచిలర్ లైఫ్‌కి ముగింపు పలికాడు. మంగళవారం అఖిల్ నిశ్చితార్థం జరిగినట్లు నాగార్జున సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. జైనాబ్ రావ్‌డ్జీతో అఖిల్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. దీంతో అఖిల్‌కు అందరూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదిలావుంటే అఖిల్ పెళ్లి చేసుకోబోతున్న ఈ అమ్మాయి ఎవరంటూ అటు అభిమానులతో పాటు నెటిజన్లు తెగ సెర్చ్ చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. ఈ జైనాబ్ రావ్‌డ్జీ తండ్రి జుల్ఫీ రావ్‌డ్జీ అని తెలుస్తుంది. ఇతడు ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ముఖ్య సలహాదారుడిగా పనిచేయడమే కాకుండా మిడిల్ ఈస్ట్ దేశాలకు ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా సేవలు అందించాడు. అలాగే జగన్, నాగార్జునల ఫ్యామిలీలతో కూడా దగ్గరి సంబంధం ఉన్నట్లు సమాచారం. మరోవైపు తనకంటే 9 ఏండ్లు పెద్దదైన జైనాబ్‌ని అఖిల్ పెళ్లి చేసుకోబోతున్నట్లు సమాచారం. జైనాబ్ వయస్సు ప్రస్తుతం 39 సంవత్సరాలు కాగా.. అఖిల్ వయస్సు 30.



# ఫీయర్..

బాణం, రూలర్, శివలింగ, కాంచన-3 సినిమాలతో టాలీవుడ్‌లో మంచి నేమ్ తెచ్చుకుంది వేదిక. ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉండగా.. వీటిలో ఒకటి ఫియర్. ఈ సినిమాకు లక్కీ లక్ష్మణ్ నిర్మాత హరిత గోగినేని కథనందిస్తూ దర్శకత్వం వహిస్తోంది. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. భయంకరమైన FEAR ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి ధైర్యంగా మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి. వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ఏఆర్ అభి నిర్మిస్తుండగా.. సుజాత రెడ్డి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

- కన్నపేగుకు కొండంత శోకం..
- పుట్టెడు దుఃఖంలో శైలజ కుటుంబం
- కడసారి కళ్ళారా బిడ్డని చూసుకోలేని పరిస్థితి
- ఇంటి చుట్టూ ఎటు చూసినా పోలీసులే
- దాబాలో హైటెన్షన్.. అడుగడుగునా పోలీసులు
- చివరి చూపులకు బంధువులు రాని పరిస్థితి
- కట్టుదిట్టమైన భద్రత మధ్య శైలజ అంత్యక్రియలు







# తల్లడిల్లిన కన్నపేగు.. కన్నీరు కార్చిన ఊరు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఎంతో భవిష్యత్తు ఉన్న కన్న కూతురు హాస్టల్లో ఉంటే బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకొంటదని కన్న వారు కలలు గన్నారు.. తొమ్మిదో తరగతి చదువుతుంటే మా బిడ్డ బాగా చదువు తుందని సంబర పడ్డారు.. బడిలో పెట్టిన మాయదారి కూడు తమ బిడ్డను ఆస్పత్రిపాలు చేసిందని తెలిసి తల్లడిల్లిన కన్న పేగు తమ బిడ్డ ఆరోగ్యాంగా ఇంటికి వస్తుందని ఆశపడ్డారు. ఆస్పత్రిలో 20 రోజులుగా కన్నీళ్లు దిగమింగుకుంటు బిడ్డను కంటికి రెప్పల్లా చూసుకొన్నారు.. కానీ ఆమె శవమై కన్న వారికి కడుపు కోత మిగిల్చింది.. విద్యార్థిని శైలజ మృతి చెందిన తర్వాత కూడా తమ కూతురి శవాన్ని కడసారిగా కళ్ళారా చూసుకునే చూసుకోలేని పరిస్థితి ఎదురైంది.తనివి తీరా ఏడ్వలేని పరిస్థితి, ఇంటి చుట్టూ ఎటు చూసినా పోలీసులు ఇంటి ముందు అధికారులు, గట్టిగా ఏడ్చిన ఏదో గొడవ చేస్తున్నారని అనుమానం.. శైలజకు వీడ్కోలు పలికేందుకు దూర ప్రాంతాల నుంచివచ్చే బంధువులు కూడా గ్రామంలోకి రాకుండా అడుగడుగునా పోలీసుల ఆంక్షలు..మీడియాకు నో ఎంట్రీ..వాంకిడి మండ లంలో ఎటు చూసిన పోలీసు పహారా మంగళవారం వాం కిడి మండలంలోని దాబా గ్రామంలో కట్టు దిట్టమైన భద్ర త, ఆంక్షల మధ్య శైలజ అంత్యక్రియలు నిర్వహించారు.

**పోలీస్ పహారాలో వాంకిడి...**

ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విషాహారంతో మృతి చెందిన ఘటన నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజా సంఘాలు ఎలాంటి ఆందోళన చేయకుండా ఉక్కు పాదం మోపారు. ధాబా గ్రామానికి వెళ్లి నివాళ్లు అర్పించే అవకాశం కూడా ఇవ్వలేదు. వాంకిడి మండల కేంద్రంలో ఎంట్రన్స్ దగ్గర నుంచి ధాబా గ్రామం వరకు కూడళ్ళ వద్ద,మధ్యలో ఉన్న గ్రామాల మధ్య ప్రత్యేకంగా పోలీస్ క్యాంపులు ఏర్పాటు చేశారు.దాబా గ్రామానికి బయట నుంచి ఎవరు గ్రామంలోకి రాకుండా, గ్రామం నుంచి ఎవరు బయటకు వెళ్ళకుండా అట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. మీడియాని కూడా దాబా గ్రామంలోకి వెళ్లకుండా పోలీసులు ఆంక్షలు విధించార. శైలజ ను కడసారి చూసుకొని నివాళులర్పించేందుకు వచ్చే బంధువులను కూడా గ్రామంలోకి రాకుండ ఆంక్షలు విధించారు.

**విషాహారంతో మృతి చెందిన శైలజ...**

అంత్యక్రియల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి సంఘటన జరగకుండా ఏర్పాటు చేశారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం నేత్రుత్వంలో పెద్ద ఎత్తున పోలీస్ బాలగాలను మోరించారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి,ఆర్డిఓ కోటేశ్వరరావు,డిడి ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవి వాంకిడి తాసిల్దార్ రియాజ్ అలీ సమక్షంలో గ్రామస్తులు శైలజ అంత్యక్రియలు నిర్వహించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, మాలి సంఘంతో పాటు పలు గిరిజన సంఘాల నాయకులు శైలజకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఒక అవుట్సోర్సింగ్ ఉద్యోగం, ఒక ఇందిరమ్మ ఇంటితో సరిపెట్టిన అధికారులు ఎక్స్గ్రేషియాపై లభించని స్పష్టమైన హామీ శైలజ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించి రూ. 50లక్షలు ఎక్సగ్రెషియా చెల్లించాలనే డిమాండ్పై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, ఒక ఇందిరమ్మ ఇంటితో సరి పెట్టారు. శైలజ తల్లిదండ్రులు తుకారాం, మీరాబాయి తమకు 5 ఎకరాల భూమి, ఒక ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు కావాలని కోరారు.









## నియంతృత్వ సర్కార్..!

**- ఎక్స్‌లో ఎమ్మెల్సీ కవిత ఆసక్తికర పోస్ట్**

**- ఓ తల్లిగా నా మనసు కలచి వేసింది!**

ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైన వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతి చెందిన విషయం తెలిసిందే. గత 20 రోజులుగా మృత్యువుతో పోరాడి నిన్న తుది శ్వాస విడిచింది. విద్యార్థిని చనిపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ ఆందోళనకు దిగింది. ఈ క్రమంలోనే మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో నిమ్స్‌లో చికిత్స పొందుతూ మరణించిన విద్యార్థిని శైలజ కుటుంబ సభ్యులను ఓదార్చడానికి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవలక్ష్మీ, అనిల్ జాధవ్‌ను అడ్డుకోవడం దురదృష్టకరమని వెల్లడించారు. రాజ్యాంగ దినోత్సవం నాడే రాజ్యాంగ హక్కులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూర్పు పొడుస్తోందని విమర్శించారు. నియంతృత్వ పోకడలకు రేవంత్ రెడ్డి సర్కారు నిదర్శనమని తీవ్ర ఆరోపణలు చేశారు.



## మంత్రి రాజీనామా చేయాలి



విద్యార్థిని శైలజ మృతికి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యార్థిని ఫుడ్ పాయిజన్ తో హైదరాబాద్ నిమ్స్ లో 20 రోజుల పైగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నా కనీసం మంత్రి వెళ్లి చూసిన పాపానపోలేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ వసతి గృహాల్లో ఈ ఏడాది 42 ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకుంటే కనీసం ఎందుకు జరిగిందని ఈ ప్రభుత్వం విచారణ చేపట్టలేదని ఆరోపించారు. అదే సమయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో కూడా పూర్తిగా విఫలమైందని వాపోయారు. వచ్చే అసెంబ్లీ సెషన్లో దీని పై ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే కోవ లక్ష్మి



విద్యార్థిని శైలజ కుటుంబానికి న్యాయం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆరోపించారు. కనీసం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఫోన్ లో మాట్లాడి బాధిత కుటుంబానికి భరోసా ఇవ్వలేకపోయారని వాపోయారు. భారీ పోలీసులను మోహరించి కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమేనని పేర్కొన్నారు.

## పోలీస్ పహారాలో వాంకిడి...

శైలజ మృతితో జైనూర్ తరహాలో అల్లర్లు జరగొచ్చని భావించి పోలీస్ అధికారులు అప్రమత్తమై ముందస్తుగా వాంకిడి ఆశ్రమ పాఠశాల పరిసరాలతో పాటు సావాతి, దాబా గ్రామానికి వెళ్లే అన్నిదారుల్లో రాకపోకలను నిలిపివేశారు. మీడియాతో పాటు సామాన్య ప్రజలను సైతం అటుగా అనుమతించడం లేదు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఆదిలాబాద్ ఎస్పీ గౌస్స ఆలం ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం

■ వామపక్ష కార్మికసంఘాలు, రైతు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బీజేపీ దిష్టిబొమ్మ దహనం

**ఆసిఫాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్, సంయుక్తా కిసాన్ మోర్చా సంయుక్తంగా ఇచ్చిన నిరసన కార్యక్రమ పిలుపులో భాగంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు కార్మిక, ప్రజా సంఘాల, నాయకులు జిల్లా కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా చేశారు. కార్యక్రమానికి హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను, అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లు-2012 ను రద్దు చేయాలని, 73 షెడ్యూల్ పరిశ్రమల జిఓలను సవరించి, పెరిగిన ధరలకు అనుగుణుగా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని, స్వాలంబనను తాకట్టు పెడుతుందని ధ్వజమెత్తారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మారుస్తూ, నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు బానిసలు చేయాలని చూస్తున్నారని, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ఆదానీ, అంబానీ లాంటి వారికు కట్టబెట్టడానికి ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారని ఆరోపించారు. సిపిఐ.ఎం న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి చాంద్ పాషా మాట్లాడుతూ నూతన విద్యుత్ సవరణ బిల్లు-2022ను తెచ్చి, మెజార్టీ ప్రజలకు విద్యుత్ అందకుండా, మరల చీకటి అంధకారంలోకి నెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. త్రివేణి మాట్లాడుతూ 73 షెడ్యూల్ పరిశ్రమల జిఓ లను గెజిట్ చేయకపోవడం వల్ల, ఆ పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక వచ్చే అరకొర జీతాలు సరిపోక, కార్మిక వర్గం అల్లాడిపోతున్న, అవేవీ పట్టనట్టు కార్పొరేట్ సేవల్లో మునిగిపోతున్న బిజెపి మోడీ ప్రభుత్వానికి రైతు, కార్మిక, ప్రజా ఐక్య పోరాటాలే బుద్ధి చెప్పే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముంజం ఆనంద్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ మోడీ విధానవల్ల అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నారని దీని నుండి బయటపడాలంటే ప్రజా సంఘాలు ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.






# రాజ్యాంగాన్ని గౌరవిద్దాం.. ముందు తరాలకూ ఆ ఫలాలను అందిద్దాం

## జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్..

**ఆసిఫాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవన్ని పురస్కరించుకొని ఘనంగా రాజ్యాంగ దినోత్సవ సంబరాలు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ రూపకల్ప డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1947 ఆగస్టు 15న మన ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన సంగతి తెలిసిందే. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న ఇండియాలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది.



అంబేద్కర్ అధ్యక్షత న డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విధివిధా నాలు, శాసనసభల రూపకల్పనతోపాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందగా.. జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా ఏటా నవంబరు 26న రాజ్యంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో విరితోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం మాజీ ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ జిల్లా ఉపాధ్యాక్షులు విశాల్ ఖండ్రే మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి సూర్యప్రకాష్ మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు జయ్ రాజ్ నాయకులు అశోక్ ఆర్యా పోచం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవం



**భైంసా, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
వేలాది మంది స్వాములతో అయ్యప్ప పడి పూజ మహోత్సవం భైంసా మండలం లోని దేగాం గ్రామంలో మంగళవారం వైభవోపే తంగా జరిగింది. గ్రామనికి చెందిన ఏనుగు చంద్రశేఖర్ రెడ్డి అయ్యప్ప మాలధారణ వేస్తూ 18 సంవత్సరాలు గడిచిన సందర్భంగా నారికేళ మహా పడి పూజను నిర్వహించారు. ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ మహెూత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అయ్యప్ప పల్లకి సేవా, స్వాముల నృత్యాలు, భజనలతో దేగాం గ్రామం అయ్యప్ప నామ స్మరణ తో మారుమోగింది. నియోజకవర్గం నుండి పెద్ద మొత్తం లో అయ్యప్ప మాలధారులు తరలివచ్చారు. మాల ధారణ ప్రాముఖ్యతను గురు స్వాములు వివరించారు..పూజలో చేపట్టిన అభిషేక ఘట్టం కమనీయంగా కోనసాగింది.

# రాజ్యాంగానికి అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలుండాలి

**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి అన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలే తప్ప రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవడం శోచనీయమని అన్నారు .స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం 75 వ ,రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కు లను వినియోగించుకుంటూనే విధులను సైతం ప్రతి ఒక్కరు గౌరవించాలని అంజు కుమార్ రెడ్డి సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు భారత రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా నెలకొల్పబడిందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, జిల్లా కార్యదర్శి కోరిపల్లి శ్రావణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రవి, నరేందర్, శంకర్, బిట్లిన్ నవీన్ పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

**బోథ్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పిప్పలదరి గ్రామ పంచాయతీ భవన నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు ముఖ్యఅతిథిగా హాజరయి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డా.బీఆర్ అంబెడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 రోజుల ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకున్న ఉపాధి హామీ కూలీలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను సన్మానించారు.



# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**కాగజ్‌నగర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ - చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు మరియు బిజెపి కొమురం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితం కంటి పరీక్షలకు 28 మంది హాజరు అయ్యారు. వైద్య పరీక్షల నిర్వహించగా వారిలో 18 మందికి శస్త్రచికిత్స అవసరమని ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగ పర్చుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐక్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు.





## వేం నరేందర్ రెడ్డిని కలిసిన
# డీసీసీ అధ్యక్షుడు కూచాడి

**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మంగళవారం, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# వెంగ్వాపేట పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రజా పాలన విజయోత్సవాలు, 75వ భారత రాజ్యాంగ దినోత్సవ ప్రవేశిక సందర్భంగా మంగళవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని వెంగ్వాపేట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గజ్జరాం ఆధ్వర్యంలో ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మినీ సైన్స్ ఫెయిర్‌ను ఏర్పాటు చేశారు. కాగా, మినీ సైన్స్ ఫెయిర్‌లో ఆయా తరగతుల విద్యార్థులు తమ ప్రతిభను కనబరుస్తూ తయారు చేసిన పలు ప్రాజెక్టులు, స్టాళ్లు, చిత్రపటాలు, చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. చిన్నారులు చూపెట్టిన ప్రతిభలను పలువురు కొనియాడారు. అనంతరం ప్రాజెక్టుల తయారీలో చక్కటి ప్రదర్శన చూపించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉభయ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గురిజాలలో ఓపెన్ జిమ్
# ప్రారంభించిన ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురిజాల గ్రామంలో మంగళవారం రూ.ఐదు లక్షల నిధులతో ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఇటీ గ్వల ప్రజాదర్బార్ లో తమ గ్రామంలో ఓపెన్ జిన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వినోద్ ఓపెన్ జిమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కారుకూరి రామ్ చందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగతి సత్యనారాయణ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను గడువులోగా
# పూర్తిచేయాలి: డీపీఓ శ్రీనివాస్

**సారంగాపూర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో ఉపాధి హామి పథకం కింద చేపట్టిన పనులు నిర్దేశించిన సమయంలోనే పూర్తిచేయాలి డిపిఓ అన్నారు. మంగళవారం మండలంలోని బిరవెల్లి గ్రామాల్లో ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రైతుల వ్యక్రిగత పనులు పశువుల పాక, గొర్రెల పాక, నర్సరీ, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, రోడ్ల నిర్మాణం, పండ్ల తోటల పెంపు వంటి పనులను మార్చి 31 లోగా పనులు పూర్తిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపిఓ అజీజ్ ఖాన్,ఏపీఓ లక్ష్మారెడ్డి, ఏపిఎం మాధురి, టి ఏ రోజ, పోశెట్టి పంచాయతీ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బెజ్జూర్‌లో రాజ్యాంగ దినోత్సవం



**బెజ్జూర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ 75వ వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి శాలువాలతో సన్మానించారు. ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తుకారం, నాయకులు సామల తిరుపతి, తెలంగాణ జావిద్, శౌఖత్ అలీ, సంతోష్,సంజీవ్, ఇబ్రహీం, సామల వెంకటేశం, సత్యనారాయణ, బాపు తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనను
# విజయవంతం చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించే జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనాక్, బాల వైజ్ఞానిక ప్రదర్శనలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా నియమించిన కమిటీల వారు అంకితభావంతో కృషిచేసి విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనల సన్నాహక సమావేశాన్ని మంగళవారం ఈ పాఠశాలలో వివిధ కమిటీల బాధ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 ఇన్స్పైర్ మనిక్ ప్రాజెక్టులు, 200 పైగా బాల వైజ్ఞానిక ప్రదర్శనలు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నట్లు తెలిపారు. సుమారు 400 మంది జిల్లాలోని విద్యార్థులు, గైడ్ టీచర్లు తమ ప్రాజెక్టులతో పాల్గొని నూతన ఆవిష్కరణలను ప్రదర్శించనున్నట్లు వీవరించారు. ఇందుకు అవసరమైన భోజన వసతి, అకామిడేషన్ , నీటి వసతి కల్పించే విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా శ్రద్ధ వహించాలని సంబంధిత కమిటీల వారిని కోరారు. విద్యార్థులకు గైడ్, టీచర్లకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్ బాబు, స్థానిక ఎంఈఓ ఆర్. సుభాష్, జిల్లాలోని ఎంఈవోలు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన విజయవంతం చేయాలి

**బెల్లంపల్లి, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మాలల సింహగర్జన విజయవంతం చేయాలంటూ మాల సోదరీమణులు గడపగడపకు తిరుగుతూ బొట్టు పెట్టి ఆహ్వానించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ల పిలుపుమేరకు మంగళవారం ఆహ్వాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు వివరించారు. మంచిర్యాల జిల్లా మాలల జేఏసీ పిలుపుమేరకు బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షురాలు లింగాల అమృత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. బెల్లంపల్లి లోని మాల కుటుంబాలకు కుంకుమ బొట్టుతో హైదరాబాదులో డిసెంబర్ ఒకటవ తేదీన జరిగే మాల సింహ గర్జన మాలల బహిరంగ సభకు పెద్ద ఎత్తున కదలి రావాలని కోరడం జరిగింది .జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి,రాష్ట్ర సీనియర్ నాయకులు సబ్బని రాజనర్సుమాట్లాడుతూ డిసెంబరు ఒకటవ తేదీన జరగబోయే మాల సింహ గర్జన కోసం తెలంగాణ



రాష్ట్రం ప్రజలు ఎలా జరుగుతుందని ఎదురుచూస్తుంది. ఈ సభ మాలల ఆత్మగౌరవ సభ ఈ తెలంగాణ రాష్ట్రంలో మాలల బ్రతికే ఉన్నాం అని తెలియజేసే సభ మాలల హక్కుల కోసం పోరాడే సభ అన్ని రంగాల్లో మాలలను గుర్తించాలని మాలల ఆవేదన, సభ మాలల ఐక్యత చాటి చెప్పాలని మాలలను వ్యతిరేకించే వారికి చెంపపెట్టు కావాలన్నారు. సభను విజయవంతం చేయాలని ప్రతి మాల సోదరుని మనసారా కోరు కుంటున్నామని కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు చీటి పోషం, నాయకులు జంజర్ల మనోహర్, మేకల సదానందం,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయబడవు
## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు.

# డిఎంఅండ్‌హెచ్‌ఓను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా.రాజేందర్ ను జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.పిసిసి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అజహర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం డాక్టర్ రాజేందర్‌ను పూల బోకెను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జునైద్ మేమెన్, మున్సిపల్ కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా ఖాన్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు మతీన్, నాయకులు ఆరిఫ్, ఖిజర్, అర్షద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరిన ఇథనాల్ ఫ్యాక్టరీ లొల్లి



- రోడ్డెక్కిన నాలుగు గ్రామాల ప్రజలు
- స్వచ్ఛంద బంద్‌కు అన్ని వర్గాల మద్దతు
- నిర్మల్-భైంసా రహదారిపై ఆందోళన
- ఆర్డీవో వాహణం నిర్బంధం
- చర్చలకు హామీ ఇచ్చిన కలెక్టర్
- అర్ధరాత్రి 12గంటల వరకు కొనసాగిన ధర్నా
- ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న ఆందోళనలపై సీఎం కార్యాలయానికి కలెక్టర్ నివేదిక

**దిలావర్‌పూర్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలంటూ కొనసాగుతున్న దీక్షలు మంగళవారం తీవ్ర రూపం దాల్చాయి. దీక్షలో భాగంగా ఇథనాల్ వ్యతిరేక జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం దిలావర్పూర్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యాపార, వాణిజ్య సంస్థలు, పాఠశాలలు సైతం స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని మద్దతు తెలిపాయి. అనంతరం భైంసా - నిర్మల్ జాతీయ రహదారిపై నాలుగు గ్రామాల ప్రజలు మహాధర్నా చేపట్టారు. ఈ మహాధర్నాలో మహిళలు, పిల్లలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కనబడటం లేదంటూ ప్లకార్డులు పట్టుకుని ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాతో జాతీయ రహదారిపై దాదాపు 10 కిలోమీటర్ల మేర ఇరువైపులా వాహనాలు నిలిచిపోగా ఇతర మార్గాల గుండా వాహనాలను మళ్లించారు. నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మండలంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఇతనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నేడు చేపట్టిన మహా ధర్నా 12 గంటలుగా కొనసాగుతూనే ఉంది. ఇథనాల్ ఫ్యాక్టరీకి తమ ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దని గత నాలుగు నెలల నుంచి దిలావర్పూర్ గ్రామంలో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ.. ప్రజలను ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇక ఉద్యమాన్ని తీవ్రతరం చేద్దామని మంగళవారం బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే దిలావర్పూర్ గుండంపల్లి ప్రజలు నిర్మల్ బైంసా జాతీయ రహదారిపైకి పెద్ద సంఖ్యలో చేరుకొని.. ఉదయం నుంచి రాస్తారోకో నిర్వహిస్తున్నారు. కాగా దిలావర్పూర్ ప్రజలు చేస్తున్న ఈ పోరాటానికి స్థానిక గ్రామాల ప్రజల నుంచి ఊహించని విధంగా మద్దతు లభించింది. దీంతో వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి రోడ్డుపై బైఠాయించడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. వందల సంఖ్యలో ప్రజలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతుండటంతో.. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. అయితే ఉదయం ప్రారంభం అయిన ఈ ధర్నా దాదాపు 12 కావొస్తున్న ఇంకా కొనసాగుతోంది. చీకటి పడటంతో రోడ్డుపై చలి మంటలు వేసుకుని మరి గ్రామాల ప్రజలు ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా దర్నాను కొనసాగిస్తున్నారు. అయితే చీకటి పడటం, గ్రామస్తుల్లో ఓపిక సన్నగిల్లుతుండటంతో ఇతనాల్ ఫ్యాక్టరీ వైపు నిరసన కారులు వెళ్తే పరిస్థితులు చేజారిపోతాయనే భయంతో.. దాదాపు 500 మంది పోలీసులలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. దీంతో ప్రస్తుతం దిల్వార్పూర్ మండలంలో ఏ క్షణం ఏం జరుగుతుందోనని.. ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం నిరసన కారుల వద్దకు వచ్చిన ఆర్డీవో ను స్థానిక గ్రామాల మహిళలు అడ్డుకున్నారు. దీంతో ఆయన దాదాపు 4 గంటల పాటు కారులోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సీఎం కార్యాలయానికి నివేదిక పంపిన జిల్లా కలెక్టర్**

గత కొన్ని రోజుల నుంచి దిలవార్ పూర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును నిరసిస్తూ గత కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్నారని, నేడు బంద్ పాటించి, చాలా సేపటి నుంచి ప్రధాన రహదారిపై రాస్తారోకో కొనసాగించడంతో, వారి ఆవేదనను ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలను సమయవనం పాటించాలన్నారు.

# భూసేకరణ వేగవంతం చేయాలి

**కాళేశ్వరం 27 ప్యాకేజీ భూసేకరణ వేగవంతం చేయండి**
**సర్వే నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు జరగకుండ జాగ్రత్తలు తీసుకోవాలి**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీకి సంబంధించి భూసేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీలో భాగంగా భూసేకరణ పై సంబంధిత నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీ పథకంలో భాగంగా భూసేకరణకు సంబంధించి సర్వేను వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వివరాలను ఆయా మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా మండల స్థాయిలో రైతులను కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మోహన్ సింగ్, ఎస్ఈ రవీందర్, ఈఈ అని ల్, డిప్యూటీ ఈఈ నరేష్ కుమార్, ఏఈఈలు మీరా జుద్దీన్, గంగాధర్, తహసీల్దార్లు ప్రవీణ్, శ్రీదేవి, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ ఆర్‌డీఓ కార్యాలయంలో కలకలం

### వీఆర్ఏ ఆత్మహత్యాయత్నం..



**ఆదిలాబాద్, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్ లో ఓ ఉద్యోగి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన జిల్లాలో కలకలం రేపింది. వివరాలల్లోకి వేళ్తే.. నిర్మల్ జిల్లా ఖానాపూర్ వీఆర్ఎస్ గా పనిచేసిన అభిషేక్ ఇతర శాఖలో సర్దుబాటు అయ్యాడు. అయితే ప్రస్తుత ఆదిలాబాద్ ఆర్డీఓ కార్యాలయ ఏవో నరేందర్ ఒకప్పుడు ఖానాపూర్ తహశీల్దార్ గా పనిచేశారు. బదిలీలలో భాగంగా ఆయన జిల్లాకు వచ్చారు. అయితే విఆర్ఏ అభిషేక్ తన సర్వీస్ బుక్ లో సంతకం పెట్టమని ఆదిలాబాద్ ఆర్డీఓ కార్యాలయానికి మంగళవారం వచ్చారు. అయితే ఏవో సంతకం పెట్టకపోవడంతో విసుగు చెంది తన వెంట తీసుకువచ్చిన పురుగులమందును మధ్యాహ్నం మూడు గంటల 15 నిమిషాల సమయంలో తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. విఆర్ఏ నోటి నుండి నురుగు రావడంతో గమనించిన అధికారులు, సిబ్బంది అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. సమాచారం ఇచ్చినప్పటికీ అంబులెన్స్ రావడానికి ఆలస్యం కావడంతో సిబ్బంది కారులో రిమ్స్ లో తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని చికిత్స పొందుతున్నాడని రిమ్స్ వైద్యులు పేర్కొన్నారు.



## దీక్ష దివాస్‌ను విజయవంతం చేయండి



**మంచిర్యాల, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ నిరాహార దీక్షను యాది చేసుకుంటూ ఈ నెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపునిచ్చారు. నస్పూర్‌లోని జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలతో జిల్లాస్థాయి సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 29న నిర్వహించే దీక్ష దివాస్ విధి విధానాలపై కార్యకర్తలకు బాల్క సుమన్ దిశానిర్ధేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్ళీ రగిలించే విధంగా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాల చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ తుల ఉమా, మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, నవంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలను ఎమ్మెల్యే వినోద్ మంగళవారం ఆకస్మికంగా చేశారు.వంటలను పరిశీలించి మెనూ ప్రకారం పిల్లలకు భోజనం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులు క్రీడా విభాగాల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో గ్రౌండ్ ఇబ్బందిగా ఉందని తెలపడంతో మందమర్రి జిఎంతో మాట్లాడి గ్రౌండ్‌ను చదును చేయాలని ఆదేశించారు.

